# పంచాయతీ కార్యదర్శి వెంకట్ రామ్ వారి కుటుంబాని పరామర్శించిన టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ద్రోణ ఫంక్షన్ హాల్ లో పట్టణానికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి కొర్ర వెంకట్ రామ్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి చిత్రపటంపై పూలమాల వేసి నివాళు లర్పించి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పర్వతగిరి మాజీ జెడ్పిటిసి బానోత్ సింగ్లాల్,నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు మిట్ట నరసింహారెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్,మడిపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బాలాజీ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వాసవి ఫంక్షన్ హాల్ లో రామారపు లావణ్య. రఘు ల దంపతుల కుమార్తె రామారావు రక్షిత కి నూతన వస్త్ర పల పుష్పలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన టి పి సి సి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డిఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, వరంగల్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ రామాలయం గుడి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, మెట్టు నరసింహారెడ్డి,చల్లా పాపిరెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్,మార్కెట్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి,వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కేంద్రమే కారణం

**రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయాలన్నది తప్పుడు ప్రచారం**

**డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ యాదవ్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్18:** రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉందని డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ యాదవ్ అన్నారు అనంతరం తొలి అక్షరంతో గురువారం ఆయన మాట్లాడుతూ. కొద్ది మొత్తంలో వచ్చిన యూరియా పంపిణీలో నర్సింహులపేట పోలీసులు రైతులకు సహకరించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొంతమంది బిఆర్ఎస్ కార్యకర్తలు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని, రైతులకు లేనిపోని అబద్ధాలు చెబుతూ రాష్ట్రమే కారణమని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి సరిపడా యూరియా కేటాయించడంలో కేంద్రం విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ ముందు ధర్నా చేసినప్పటికీ బిజెపి ఎంపీలు ఒక్కరూ రాష్ట్రానికి మద్దతుగా నిలవలేదని గుర్తుచేశారు. “రాష్ట్రంలో బిజెపి ఎంపీలు సగం మంది ఉన్నా వారు రైతుల సమస్యపై ఎందుకు నోరు మెదపడం లేదు..? ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారు” అని రేఖ అనిల్ యాదవ్ స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు జాప్యం

**కాంగ్రెస్‌పై విమర్శలు - జిల్లా యువజన నాయకులు బండి రమేష్**



**తొలి అక్షరం/నరసింహుల పేట. సెప్టెంబర్ 18:** నర్సింహులపేట మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తోందని బీఆర్ఎస్ యువజన నాయకుడు బండి రమేష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అనంతరం తొలి అక్షరం తో గురువారం ఆయన మాట్లాడుతూరెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను ఐదేళ్లకొకసారి క్రమపద్ధతిలో నిర్వహించిందని గుర్తుచేశారు. హైకోర్టు ఎన్నోసార్లు సూచనలు చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని ఆరోపించారు. “గ్రామ పాలన సక్రమంగా సాగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో కేంద్ర నిధులు పారదర్శకంగా, పేదలకు దశల వారీగా చేరేవి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ వ్యవస్థ పూర్తిగా కుంటుపడింది” అని బండి రమేష్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపితే ప్రజలలో తిరస్కారం ఎదుర్కోవాల్సి వస్తుందనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని విమర్శించారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం: ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

**● డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం విద్యార్థుల మహా ర్యాలీ**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 18:** నారాయణపేట టౌన్ కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో “డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ” కై 2000మంది విద్యార్థులతో విద్యార్థి మహా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు చేతుల్లో నినాదాలు రాసిన ప్లకార్డులు, బ్యానర్లతో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాజంలో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలను యువతకు తెలియజేస్తూ...డ్రగ్స్ లేని తెలంగాణే ఆరోగ్య తెలంగాణ అనే శబ్దాలతో మారుమ్రోగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ...యువత భవిష్యత్తు చెడగొట్టే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు దేశానికి భవిష్యత్తు. వారు చదువుతో, క్రీడలతో ముందుకు సాగితేనే బంగారు తెలంగాణ సాకారం అవుతుందన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ...మాదక ద్రవ్యాల వాడకం నేరం మాత్రమే కాదు, కుటుంబాలను, సమాజాన్ని నాశనం చేసే వ్యాధి. ప్రతి యువకుడు, ప్రతి విద్యార్థి దీని నుండి దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో విద్యార్థులతో పాటు పలువురు అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వలిగొండ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బొల్ల సుదర్శన్ సారథ్యంలో స్వచ్ఛభారత్





**తొలి అక్షరం:యాదాద్రి, వలిగొండ సెప్టెంబర్ 18:** భారతీయ జనతా పార్టీ “”సేవా పక్షం””””కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సంగెం , వర్కట్ పల్లి గ్రామానికి చెందిన శక్తి కేంద్రం పరిధిలో స్వచ్ఛభారత్ మండల కన్వీనర్ మంద నరసింహ, సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష ఆధ్వర్యంలో వర్కట్ పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గారు హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శుభ్రంగా ఉండాలని, అందుకు అనుగుణంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్నటువంటి పేషెంట్లకు సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని, బూత్ అధ్యక్షులు మండలోజు రాజేశ్వర చారి గారు ప్రభుత్వ పాఠశాలలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ, ఆస్పత్రి సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా గోకారం గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ గారు విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిజెపి వలిగొండ మాజీ అధ్యక్షులు నాగేల్లి సుధాకర్ గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మందుల నాగరాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు పోల్ నాగయ్య, నాగేల్లి సాగర్ గౌడ్, గంగాపురం భాస్కర్, గంగాపురం శ్రీనివాస్, పబ్బు రమేష్, ఏరువ కృష్ణ, సైదుల్ రెడ్డి, శశి కుమార్, నాగేల్లి సందీప్ గౌడ్, నారీ లింగస్వామి, మహేష్, చెరుక దానయ్య, గొలనుకొండ అశోక్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పోషన్ బి పడాయి బి ప్రాముఖ్యతను వివరించిన సిడిపిఓ ఎల్లమ్మ



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 18:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో పోషన్ బి పడాయి బి ట్రైనింగ్ ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ ఎల్లమ్మ మాట్లాడుతూ మరిపెడ మండల పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లను మూడు బ్యాచ్లుగా విభజించి 279 మంది అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు మొత్తం మూడు సంవత్సరాల లోపు పిల్లలు మరియు మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల పోషణ మరియు విద్య సమగ్ర అభివృద్ధి విషయంలో ముందస్తు చర్యలు తీసుకోవాలి అన్నారు ఈసిసిఈ ముందుగానే పిల్లలకు ఏమైనా వైకల్యం ఉంటే గుర్తించి వారికి సరైన శిక్షణ ద్వారా లోపం రాకుండా చూడాలని అన్నారు పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా వినూత్న రీతిలో బోధించాలి అన్నారు ఆ విధంగా బోధించేలాగా అంగన్వాడీ టీచర్స్ కు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎల్లమ్మ ఏసిడిపిఓ తేజ కళ్యాణి సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ మండల కార్యదర్శిగా దొనికెన విక్రమ్ గౌడ్



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్క వీరస్వామి గౌడ్ ఆదేశాల మేరకు నెక్కొండలో రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షునిగా అంబాల సుధీర్ గౌడ్, మండల కార్యదర్శి గా దొనికెన విక్రమ్ గౌడ్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ పట్టణ అధ్యక్షునిగా బొమ్మెర శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శిగా ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు గడ్డం ఆనంద్ గౌడ్,కోశాధికారిగా తాళ్ల పెల్లి భాస్కర్ గౌడ్, వీరిని నియమించడం జరిగింది. అందుకు గాను నెక్కొండ మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. జై గౌడ్ అన్న జై జై గౌడ్ అన్న.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో వికలాంగునికి సహాయక కర్రలు అందచేత

**- అందజేసిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు**




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్18:** ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కందివనం పర్యటనలో భాగంగా వికలాంగుడు శ్రీనివాసులు తనకు నడవడానికి చేతి కర్రలు లేవని,ఎటు వెళ్లలేకపోతున్నానని చేతి కర్రలకు కాస్త ఆర్థిక సాయం చేయాల్సిందిగా కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శ్రీనివాసులుకు అవసరమైన చేతికర్రలను అందిందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు మామిడిపల్లి ఎంపిటిసి కాట్న రవీందర్,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, నాగిళ్ళ వెంకటేష్ చేతుల మీదుగా వికలాంగుడు శ్రీనివాసులు కి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కందివనం మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొర్ర వెంకట్రాం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన కోర్ర వెంకటరామ్ వారి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న. నెక్కొండ మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, దుగ్గి వెంకట్ రెడ్డి, ఈదునూరి వెంకన్న, గడ్డం రమేష్, ముడిదేని కమలాకర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒకే బెడ్డుపై ముగ్గురు, నలుగురు!



**తొలి అక్షరం, ములుగు సెప్టెంబర్ 18:** ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో పిల్లల వార్డులో ఒకే బెడ్డుపై ముగ్గురు, నలుగురు పేషంట్లను పడుకో బెట్టి వైద్యం నిర్వహిస్తున్నారు. చాలీచాలని బెడ్లతో అవస్థలు పడుతున్నామని రోగుల తల్లిదండ్రులు వాపోతున్నారు. 10 మండలాలకు పెద్దదిక్కుగా ఉన్న జిల్లా ఆసుపత్రిలో పరిస్థితి ఈ విధంగా ఉండటంపై జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

